కథ

# సత్యమేవ జయతే!

## ఇమంది రామారావు

**"సోదర సోదరీ మణులారా! నానియ్యాల సెప్పబోయే దేటంతే సాలా గొప్ప ఇసయం'' చప్పట్లు కొట్టమన్నట్లు అనుచరులకు సైగచేశాడు- అప్పలకొండ.**

**అందుకోసం కిరాయి పుచ్చుకున్న అనుచరులు శక్తి వంచన లేకుండా చప్పట్లు కొట్టారు. అప్పలకొండ పక్కనే కూర్చున్న మాజీమంత్రి సూరప్పడు గర్వంగా అప్పలకొండ ముఖంలోకి చూశాడు.**

వేదిక నలంకరించిన పెద్దలందరూ అప్పలకొండ పర పతిని బేరీజు వేసుకుంటున్నారు. ఉపన్యాసం కొనసాగించవలసిందిగా సభాధ్యక్షులు కోరారు.

''సోదరులారా... సాలా సంతోషం. ఇదంతా మీకు నా మీదున్న 'అది' అని తెల్సు. నా సెర్మం వొలిసి సెప్పులు కుట్టించినా మీ రుణం తీర్సుకోలేను.''

'' ఇంతకీ తమరు సెప్పదల్సుకున్న గొప్ప ఇసయం సెప్పనేదు.'' ముందు వరుసలో కూర్చున్న వారిలో ఒకడడిగాడు.

''నువ్వొల్లకోవోయ్.. అక్కడికే వొత్తన్నాను. ఇయ్యాల సొసంత్రం వొచ్చిన రోజు.''

''అది మాకు తెలుసునోయ్!'' గుంపులోంచి ఒకరు.

''అసలు సొసంత్రం ఎందుకొచ్చింది... యెలా గొచ్చింది? ఎవరు దీనికి కారకులు? ఆ ఇసయం యెప్పుడైనా ఆలోసించినారా?...నేదు. మరాటి గురించి రెండు ముక్కలు తెగేసి సెప్పడానికే ఇయ్యాల మీముందు కొచ్చినాను!'' మళ్లీ చప్పట్లు కొట్టమన్నట్లు తన అనుచరుల్ని చూస్తూ సైగచేశాడు.

చప్పట్లమోత.

అప్పలకొండ ముఖం వెలిగిపోయింది.

గొంతు సవరించుకుని మళ్లీ అప్పలకొండ ఉపన్యాసం మొదలుపెట్టాడు.

''గాందీ గోరు, నెరూ గోరు, ఆలూ, ఈలూ అందరూ కల్సి యెందుకు సొసంత్రం తెచ్చినారు? ఎన్ని పురాకులు పడితే ఈ సొసంత్రం వొచ్చినాది? ఇయ్యాల్టికి యాభైరెండు సంసరాలు గతించి పోనాయి. యేటి వుద్దరించినాం? ఇయ్యాల దేసం అల్ల కల్లోలం అయిపోతంది. జెనం గగ్గోలు పెడుతండ్రు. ఎవుడి స్వోర్దం ఆడ్డిగాని వొక్కడు పట్టించుకోడం నేదు. అందుకని మీరంతా దీవిస్తే ఈసారి ఎమ్మెల్యేగా నిలబడదామనుకుంతన్నాను'' సవినయంగా చేతులు జోడిస్తూ అన్నాడు.

''అప్పలకొండకీ!''

''జై...''

''కాబోయే ఎమ్మెల్యే అప్పలకొండకీ!''

''జేజే!'' జయజయ ధ్వానాలు.

అప్పలకొండ ఏదో ఒకరోజున రాజకీయాల్లోకి వస్తాడని తెలుసుగానీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తాడని కలలో కూడా అనుకోలేదు.

ముఖ్యంగా సుందరం మాస్టారు జీర్ణించుకోలేక పోతున్నారు.

అప్పలకొండ....

దొంగ....దోపిడీ దారు... ఎన్నో మానభంగాలు చేశాడు. ఎందరి కొంపలు కూల్చాడు. ఒంటరిగా అప్పలకొండని చూడాలంటేనే భయంతో హడలి ఛసారు. నిజంగా అప్పలకొండ ఎమ్మెల్యే అయితే...?!

ఊహించడానికే దుర్భరంగా ఉంది. అక్కడ మరో క్షణం ఉండలేకపోయాడు సుందరం మాస్టారు. ఆయన చుట్టూ ఊరి పెద్దలు కూర్చున్నారు.

''మాస్టారూ! అప్పలకొండ ఎలక్షన్లో పోటీచేస్తే ఈ ఊరు స్మశానం అయిపోతుంది దీన్ని నివారించే మార్గం ఒక్కటే. మీరు పోటీగా నిలబడండి. మేం సపోర్టు చేస్తాం!'' సత్యం తాత స్థిర నిశ్చయంతో చెప్పాడు.

''నేనా... ఎమ్మెల్యేగా పోటీ చేయడమంటే మాటలా? నేను తూగ్గలనా?''

''అలా ఆలోచిస్తే ఎవరూ ఏ పనీ... చేయలేరు. అవతలి వాడు తప్పన్నది చెప్పడానికి రైటేదో చేసి చూపించాలి. అప్పలకొండకి ధనబలం ఉంది. నీకు గుండె బలం వుంది. నువు సాధించగలవు'' సత్యం తాత ఆవేశంతో ఊగిపోతున్నాడు.

సుందరం కళ్లు ఎరుపెక్కాయి.

సుందరాన్ని సిన్సియర్‌గా అభిమానించే వారందరి పిడికిళ్లు బిగిశాయి.

''సుందరం మాస్టారికీ!'' అన్నాడో యువకుడు.


మిగతా వాళ్లు జేజేలు పలికారు.

సుందరం నినాదాలు చాలించమన్నట్లుగా కళ్లతోనే సైగచేశాడు. వాళ్లు ఆగారు.

''నేనాశించింది మీ నినాదాలు కాదు. పొగడ్తలంతకంటే కాదు. సంఘ విద్రోహక శక్తులమీద తిరుగుబాటు. మనకున్న పరిధిలో మనకు మనం కనీస అవసరాలను తీర్చుకొనేందుకు చేసే పెద్ద ప్రయత్నం. ఈ యత్నంలో విజయం సాధించామా? నీతీ నిజాయితీలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటాయి. అందుకు మీరు నడుం బిగించండి...'' అన్నాడు.

ఎయ్యికూడదు. ఆ సుందరం గోడు మీ ముందు నిలబడగల్డా? మిమ్మల్ని కాదని ఇయ్యారి ప్రెజలు. వొక్కడు, వొక్కడంతే వొక్కడు ఆడికి వోటెయ్యగలడా? వోటేసి బతగ్గల్డా? అప్పలకొండ సన్నిహితుడు రామ సుబ్బయ్య అనునయంగ చెప్పేడు. ఇంకా ఆనందయ్య, తాండవ కృష్ణ అంతా వంత పాడారు.

అప్పలకొండ శాంతించాడు. మరో బాటిలు ఖాళీ చేశాడు.



యువకులందరూ ఊపిరి బిగపట్టి మరీ విన్నారు.

''సుందరం మాస్టారికీ!'' ఉత్సాహంతో అరిచాడో యువకుడు.

మిగతా వాళ్లంతా ముక్త కంఠంతో శృతి కలిపారు.

❀❀❀

'' ఏటేటీ... రాత్రిళ్లు ఇస్కూలు సెప్పేటోడా నాకు ఎగస్పార్టీగా నిలబడిందీ...! నా కొడుకున్నరికి పోగులు పెడతాను.'' ఎత్తిన సీసా దించకుండా తాగేసి పళ్లు పటపట కొరుకుతూ అన్నాడు అప్పలకొండ.

''అయ్యా, తవరు మరీ పిచ్చుక మీద బ్రెమ్మాస్త్రం ఎయ్యికూడదు. ... 

''రామ సుబ్బయ్యా... ఇంకా యెవులెవ్వు మనకి ఎగస్పార్టీగా గోతులు తవ్వుతున్నారో తెలుసుకో. నా సెవ్విలో ఎయ్యి. ఈ ఎలక్షన్లో వోడిపోకూడదు. ఇంత బతుకు బతికి ఇంటెనకతల సచ్చినట్టవుతాది. యేటం



## నొక్కటం తెలియని శ్రీదేవి!

**ఈ** మధ్య హైదరాబాద్‌లో 'షాపర్స్‌స్టాప్'లో పిల్లల దుస్తులు కొనడానికి వెళ్లిందట శ్రీదేవి. తీరా ఓ లిఫ్ట్ ఎక్కిందట. లోపల ఒకే వ్యక్తి ఉండటంతో, అతగాడు లిఫ్ట్ ఆపరేటర్ అనుకుందో, లేక బటన్లు నొక్కడం తెలీదో! 'నేను మూడో ఫ్లోర్ వెళ్లాలి' అన్నదిట. అతనూ తక్కువ తినలా. 'నీవు శ్రీదేవైతే నాకేంటి?' అనుకున్నాడో ఏంటో, 'లిఫ్ట్‌బోర్డులో మూడు అంకెని నొక్కండి' అన్నాడుట. వెంటనే అతణ్ణి అదోలా చూపు చూసి లిఫ్ట్ బైటకెళ్లి మెట్లు ఎక్కి పైకెళ్లిందట. ఇంతకీ శ్రీదేవి పొరబడిందా? లేక లిఫ్ట్ ఎలా నొక్కాలో తెలియ లేదా? ఏమో?

తావు?'' రామసుబ్బయ్య సమాధానం కోసం ఆశగా ఎదురు చూశాడు.

''అయ్యా... తవరు బెంగెట్టుకోకండి. తవదే విజయం.. మీరు ఎమ్మెల్యేగా ఊరేగింపు సాగించడం ఇదిగో... నా కళ్లకు సినిమా లాగా కనిపిత్తంది.'' అనుగ్రహించిన ఆ 'కె విష్ణువు పోజు పెట్టాడు రామసుబ్బయ్య.

''అయ్యా... తవరు గెలవాలని ఊరు ఊరందరూ అమ్మోరికి మొక్కుకున్నారు.'' అన్నాడు ఆనందయ్య.

''మీరలాగాగండి. జెనాలు డేన్సులు సేత్తరు. నా మనసులోని మాట సెప్పాలంటే మీరు బతికున్నంత కాలం మీరే ఎమ్మెల్యే... అంతాను. సరేనా?'' అభయ హస్తం ఇచ్చాడు నృత్య భంగిమలో తాండవకృష్ణ.

అప్పలకొండ ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయిపోయాడు.

❀❀❀

''బాబూ! సుందరం... కొంప మునిగిపోయింది. మన కుర్రోళ్లునలుగుర్ని సితగొట్టి కాలవ గట్టుమీద పడేసేరు. ఆలుసావు బతుకుల మద్దినున్నారు. ఇదాడి పనే. అప్పలకొండ గాడి గేంగు సేసిన పనే!'' సత్యం తాత బాధగా చెప్పాడు.

సుందరం షాక్ తిన్నాడు.

చాకుల్లాంటి కుర్రాళ్లు. నిస్వార్థంగా పని చేసే కుర్రాళ్లు. వాళ్లను కొట్టి పాపం మూట గట్టుకున్నాడు. ఇది ఆరంభం... ఎంత దూరం యెల్తుందో... తన మూలంగా అన్నెం పున్నెం ఎరగని అమాయకులు బలైపోవడం తనకిష్టం లేదు. అందుకే అప్పలకొండని కలవాలనుకున్నాడు. సత్యం తాత మందలించాడు. వెళ్లొద్దన్నాడు.

అయినా సుందరం అప్పలకొండని కలిశాడు.

''ఎవులూ... సుందరవా... కాబోయే ఎమ్మెల్యే గారా! సిగ్గునేకండా ఇక్కడికెందుకొచ్చినారో...'' స్వగితంగా అన్నాడు అప్పలకొండ.

''మా కుర్రాళ్లు ముగ్గిర్ని కొట్టి కాలవొడ్డున పడేశారు. కారణం తెలుసుకోవచ్చా?'' బాధనీ కోపాన్నీ కంట్రోల్ చేసుకుంటూ అడిగేడు.

''ఆళ్లింకా పేనాల్తోటున్నారా? సచ్చిపోనేదా?'' అప్పలకొండ బుర్ర మీసాల్లో నవ్వు తెలిపోయింది.

''సాటి మనుషుల ప్రాణాలతో ఆడుకోవడం మీకు సరదా?''

''నిఖార్సయిన మాట సెప్పేవు సుందరవా! నన్నర్థం చేసుకున్నోడివి ఇయ్యూరిలో నువ్వొక్కడివే. అవునాట... నువు నామీద పోటీగా నిలబడతన్నావట. సిల్లరెంతుంది? పోనీ నీకు సిల్లర కావాలంతే నానిచ్చేటోణ్ణి గదా.. ఎయ్యో ఏనూరో తీస్కొని వొల్లకోవచ్చు కదా.




ఉప్పుడు నువ్వీధిలో పడ్డావు. నన్నీదిలోకి నాగినావు... నీకూ నాకూ మజ్జిలో కుర్రకారు సచ్చిపోతంద్రు. ఇయన్నీ నువ్వన్నట్టు పేనాల్తో పరాసికాల్నాగేవూ?'' పగలబడి నవ్వుతూ అడిగాడు.

''అప్పలకొండా...!'' దాదాపు అరిచినంత పని చేశాడు.

''ఎవడివోరె. నన్ను పేరెట్టి పిలగిన మగోడు. ఎన్ని గుండెల్రా నీకు?'' ఉక్రోషంగా అడిగాడు.

''నీ రౌడీయిజం, గూండాయిజం ఇక్కడితో కట్టిపెట్టు. అడుగు ముందుకు వేశావా.. మర్యాదక్కదు!'' వెనుతిరిగి చూడకుండా వెళ్లి పోయాడు సుందరం.

❀❀❀

ఎలక్షన్ల ప్రచారం ఊపందుకుంది.

సుందరానికి ఓ అవకాశమిచ్చి చూద్దామని మహిళలూ, యువతరం అంతా కంకణం కట్టుకున్నారు.

అప్పలకొండకీ అంతే సపోర్టు కనిపిస్తోంది. తన కులస్థులు, తన వందిమాగధులు, తన దగ్గర పని చేస్తున్న వాళ్ల కుటుంబాలు, చుట్టుపక్కల గ్రామాల్లో తనతో లావాదేవీలున్న జనాలు అందరూ అప్పలకొండకే ఓటేస్తానమని మాటిచ్చారు.

అప్పల కొండ కేంపస్‌లో రోజూ మందూ, మగువా, కొండకచో సొమ్ము పంచుతూ విచ్చల విడిగా రాజ్యం చేస్తున్నాయి.

ప్రభుత్వ యంత్రాంగం వస్తోంది, చూస్తోంది, పోతోంది. ప్రజల్ని మభ్యపెట్ట కూడదు. ఆడంబరాలతో కూడుకున్న ప్రచారా లేవీ చేయ కూడదు. అనే మాటలు నీటిమూటలే అయ్యాయి. వేడి రాజుకుంది. గుర్తులెన్నున్నా, పార్టీలెన్ని పొల్గొంటున్నా ప్రధాన పోటీ అప్పలకొండ, సుందరంల మధ్యనే– అన్నది నిర్వివాదాంశం. సుందరం కేంపస్‌లో ఎలక్షన్లు దగ్గరవుతున్నాయన్న ఆందోళన ఎక్కువైంది. నవాబుకీ, గరీబుకీ నడుమ నలుగుతోంది పోటీ!

ఓటుకో వందరూపాయలు!

ఇంటికో జనతా చీర, పంచె!

టీలూ... టిఫెన్లూ ఉచిత సరఫరా.

సుందరం మనుషులు అడిగినోళ్లకి మంచినీళ్లు, మంచితనం తప్ప ఇంకేమీ ఇవ్వలేని దీనస్థితిలో ఉన్నారు.

సుందరం మనుషులు కనిపిస్తే అప్పలకొండ మనుషులు చితకబాదేస్తున్నారు. అప్పలకొండ మనుషులు కనిపిస్తే సుందరం మనుషులు తప్పించుకు తిరుగుతున్నారు.

అప్పలకొండ మీద ఫిర్యాదు చేశారు సుందరం మనుషులు. అతని నేర చరిత్రని గురించిన కరపత్రాలు వెలువడ్డాయి.

సారా ఏరులై పారుతోంది.

డబ్బు సంచులు చేతులు మారుతున్నాయి.

దౌర్జన్యాలు, దహనకాండలూ పెరిగి పోతున్నాయి.

సమరం!

సమరం!

ఎలక్షన్ల సమరం....!

నీతికీ అవినీతికీ మధ్య జరుగుతున్న సమరం!

ఎలక్షన్స్ ఇంకా రెండ్రోజులే వున్నాయి.

అంటే నలభై ఎనిమిది గంటలు. ఈలోగా జరగవలసినవన్నీ జరిగిపోవాలి. అర్ధరాత్రి కావస్తోంది.

అప్పలకొండ జీపుమీద వచ్చాడు. అతనితో పాటు నలుగురు బలిష్టులొచ్చారు.

వికృతాకారంతో రాక్షసుల్లా ఉన్నారు. పచ్చినెత్తురు తాగేందుకు సిద్ధమైన పరమ కిరాతకుల్లా ఉన్నారు.

సత్యం తాత తుళ్లిపడి లేచాడు. అప్పలకొండ రాకచూసిన అనుచరులు అప్రమత్తంగా వున్నారు.

''సుందరం ఏడీ?'' ప్రతిధ్వనించింది అప్పలకొండ గొంతు.

''సుందరంతో నీకేం పని? '' సత్యం తాత తగ్గలేదు. అదే శృతిలో అడిగాడు.

''ముందాణ్ణి చూపించు.''

''లేదు. నీకేం కావాలో చెప్పు?''

''సుందరం కావాలి.''

''క్షమించాలి. ఇలా అర్ధరాత్రి రావడం దౌర్జన్యం చేయడం నేరం. నేరస్థులకు పోటీచేసే హక్కులేదు. అది గుర్తుంచుకోండి. దయచేసి వచ్చిన దారినే వెళ్లండి'' బలవంతంగా చేతులు జోడించాడు సత్యం తాతయ్య.

అప్పలకొండ అహం దెబ్బతింది.

''ఒరేయ్... మొత్తం ఈళ్లందర్నీ పిట్టల్ని తగలేసినట్టు తగలేయండ్రా!'' ఆర్డరు జారీ చేశాడు అప్పలకొండ.

విధ్వంసకాండ చెలరేగింది.

గర్వంగా అప్పలకొండ జీపు కదిలింది.

❁❁❁

ఎలక్షన్ల ఫలితాలు వెలువడ్డాయి.

అప్పలకొండ అఖండ విజయం సాధించలేదు.

ఆ విజయం సుందరం మాస్టార్ని వరించింది.

అప్పలకొండ ఎలక్షను ముందురోజు సృష్టించిన విధ్వంసకాండను విస్తృతంగా ప్రచారంలోకి తీసుకొచ్చారు యువతరం.

అప్పలకొండ ఎలక్షన్లో పోటీ చేసేందుకు అనర్హుడుగా ప్రకటించారు. కారణం ముందురోజు తను సృష్టించిన విలయ తాండవంలో సత్యం తాత దారుణంగా హత్య గావించబడ్డాడు.

అప్పలకొండకి అర్థంకాని విషయం ఒక్కటే!

## సారీ, ఏమనుకోకండి

ఒకపక్క 'నరసింహ' సూపర్ డూపర్ హిట్‌తో క్రేజ్ యమా పెరిగిపోతుంటే, మరోపక్క ప్రాంతీయపార్టీల వాళ్లంతా, ఒకరి తరువాత ఒకరు వెళ్లి 'మా పార్టీ కోసం ప్రచారం చెయ్యి' అని ఒకటే ప్రాధేయ పడుతున్నారట రమ్యకృష్ణని. 'సారీ! నాకు రాజకీయాలంటే ఆసక్తి లేదు, ఏమనుకోకండి!' అని వాళ్లనుంచి అతి కష్టం మీద తప్పించుకుంటోందట రమ్యకృష్ణ. అదేంటో రాజకీయాల్లో నటించే వాళ్లే కరువై పోయారే! అని కొందరు వాపోతున్నారుట. ప్చ్!



ఎన్నికలు ప్రారంభం నాటినుంచీ ముగిసే వరకూ తనెవ్వరినీ చంపలేదు. ఎవర్నీ చంపమని బలవంతం చేయలేదు. అధికార పార్టీ ముందే హెచ్చరించింది.

అందుకే కర్రలతో సరిపెట్టుకున్నాడు గానీ కత్తులూ, హత్యల జోలికి పోలేదు.

మరి సత్యం తాతని ఎవరు చంపేరు?

అప్పలకొండ మనుషులే చంపారు!

సుందరం మాస్టారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.

జయజయ ధ్వానాలు.

ప్రశంసల వర్షం.

అపర చాణుక్యుల మనుకున్న రాజకీయ పండితులకూ అర్థంకాని విషయం ఒక్కటే!

సుందరం విజయం!

ఒక సామాన్యుడి విజయం!

సుందరం మాస్టారు సత్యం తాత ఫొటోకి పెద్ద పూలదండ వేశారు. వినమ్రంగా నమస్కరిస్తుండగా సత్యంతాత మనవరాలు ఒక కవరు అందించింది.

''చిరంజీవి సుందరం!

విజేతవైన నీకు నా ఆశీస్సులు!

మనకు స్వాతంత్ర్యం సిద్ధించి యాభయ్ రెండేళ్లు నిండుతున్నా ఇంకా అభద్రతా భావం, సాంఘిక అసమానతలు పోలేదు. కిరాయి గూండాలు నేతలవుతున్నారు. పచ్చి నెత్తురు తాగే రాక్షసులకి మానవతా విలువలు ఎలా తెలుస్తాయి? కానీ తెలియ చెప్పాల్సిన బాధ్యత మనమీద వుంది.

ఈ కథకు ముగింపు అందరూ ఊహించినట్లు అప్పలకొండ విజయం కాకూడదు. నీలాంటి నిరుపేదనీ, నిజాయితీ పరుణ్ణీ విజయం వరించాలి. నీతి అవినీతి వెన్ను విరిచే శుభారంభం నీతోనే ఆరంభం కావాలి. అందుకే అప్పలకొండ సృష్టించిన విధ్వంసకాండలో నా బలిదానంతో నీ అఖండ విజయాన్ని ఆకర్షించాను. ఏనాటికైనా అసత్యాన్ని సత్యం జయించాలి. పూజ్య బాపూజీ నమ్మిన సిద్ధాంతం కూడా ఇదే!

సత్యమేవ జయతే! సత్యమేవ జయతే!''

సత్యం మాస్టారు రాసిన లెటర్లో ప్రతి అక్షరం తనని ప్రక్షాళన చేస్తోంది. సమరోత్సాహంతో సంఘంలో చీడ పురుగుల్ని ఏరిపారేయాలని ముందడుగు వేశాడు.

అతడి చెవుల్లో జయజయ ధ్వానాలు ప్రతిధ్వనించడం లేదు.

స్వాతంత్ర్యం జవసత్వాల్ని నింపుకుని సజీవంగా తలెత్తుకుంది.

